

ప్రియుడితో కలిసి భర్త హత్య


2




# ప్రజాజ్యోతి

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం। 23। అక్టోబరు। 2025 పేజీలు 4

# 1449 దరఖాస్తులు

## మద్యం షాపులకు గాను..

2

# భార్య ప్రియుడితో కలిసి భర్త హత్య

## ఇద్దరు అరెస్ట్, రిమాండ్

## సిసి టివి పుటేజితో కేసు ఛేదనలో విజయం

గాంధారి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)
గాంధారి శివారులో గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసును పోలీసులు అద్భుతంగా ఛేదించారు. ఈ కేసులో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు విచారణలో తేలింది. స్థానికుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమరాలే కేసు ఛేదనలో కీలకపాత్ర పోషించాయి.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారుఅక్టోబర్ 16న గాంధారి శివారు చేద్మల్ రోడ్డులో చిన్న కాలువలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం దొరికింది. ఈ ఘటనపై ములకలపల్లి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, యెల్లారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో, సదాశివనగర్ సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు.ఇరగడింట్ల నవనీత (ఏ 2) తన భర్త నరేష్‌తో కలిసి కూలిపనులు చేసేది. ఈ క్రమంలో ఆంజనేయులు (ఏ 1) అనే వ్యక్తి వద్ద పని చేస్తూ పరిచయం ఏర్పడి, అది క్రమంగా శారీరక సంబంధంగా మారింది. భర్త నరేష్ ఈ వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేస్తూ తరచూ భార్యను వేధించేవాడు.దీంతో ఇద్దరూ నరేష్‌ను హత్య చేయాలనే కుట్ర పన్నారు. అక్టోబర్ 15న ఆంజనేయులు, నరేష్‌ను పెద్దగుట్ట ప్రాంతానికి తీసుకెళ్లి మద్యం తాగించి, మత్తులో ఉన్న సమయంలో తలపై దెబ్బకొట్టి చంపి, తర్వాత శవాన్ని కాలువలో పడేసి, పెట్రోల్ పోసి దహనం చేశారు.సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు,



స్థానికుల సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.ఏ( 1) ఏలూరి ఆంజనేయులు (38), ఔట్‌సోర్సింగ్ వాటర్‌మాన్, మేడ్చల్ జిల్లా,%ూ%2: ఇరగడింట్ల నవనీత (27), లేబర్, భవాని నగర్ కాలనీ, కీసర మండల్.పోలీసులు వారి వద్ద నుండి బైక్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుళు సంజయ్ కుమార్, రవికుమార్, సాయిబాబా, ప్రసాద్ బంతిలాల్, హెూం గార్డ్లను అభినందించారు.ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రతి గ్రామం, పట్టణంలో సీసీటీవీ కెమరాల ఏర్పాటు చేయాలని సూచించారు. “ఈ కేసు సీసీటీవీ కెమరాల ప్రాముఖ్యతను స్పష్టంగా చూపించింది. నేరాల నిరోధంలో ఇవి ఎంతో కీలకంగా ఉంటాయి,” అని అన్నారు.

## మద్యం దుకాణాలకు 1449 దరఖాస్తులు

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15 వైన్ షాప్లకు గాను 450దరఖాస్తులు దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం 8 వైన్ షాప్లకు గాను 307 దరఖాస్తులు ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 226దరఖాస్తులు బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09 వైన్ షాప్లకు గాను 245 దరఖాస్తులు బిచ్కుంద స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 221దరఖాస్తులు రాగా బుధవారం వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 1449 దరఖాస్తులు వచ్చాయి



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

మద్నూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి
పేదింటి ఆడబిడ్డల కోసమే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు
బుధవారం డోంగ్లీ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు..ఆడపిల్లల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు..ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు..దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని అమలు చేయడం వల్ల పేదలు మూడు పూటలా కడుపు నిండా అన్నం తింటున్నారని ఎమ్మెల్యే గారు సంతోషం వ్యక్తం చేశారు..ప్రతీ పేదింటిలో సంక్షేమ కాంతులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, గిర్ధవర్ సాయిబాబా, డోంగ్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజానన్ దేశాయ్, శివాజీ పటేల్,మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, ధనంజయ పటేల్, దీన్ దయాల్, లక్ష్మణ్ బచావర్, పురుషోత్తం పటేల్, శివారెడ్డి, సాయి పటేల్, సచిన్ కొండవర్, యూనిస్ పటేల్, విలాస్ గైక్వాడ్, చాంద్ పటేల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## కొనుగోలు కేంద్రాలపై ఆరా!

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)
బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామములో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మి సందర్శించడం జరిగింది. రైతులతో ధాన్యం కొనుగోలు విషయాల పై మాట్లాడారు . ధాన్యం కేంద్రంలో అన్ని రకాల రిజిస్టర్ పరిశీలించడం జరిగింది వరి ధాన్యమును మ్యాచరు తూకం కూడ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి జిల్లా డీఎస్ఓ వెంకటేశ్వర్లు డిఆర్డిఏ పిడి సురేందర్ డి సి ఓ రామ్మోహన్ రావు జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య డిఎం శ్రీకాంత్ డిపిఎం సాయిల్ ఏపిఎం శిరీష గారు సెంటర్ ఇన్చార్జి మహేందర్ గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ వివోఏ కవిత కమిటీ మెంబర్లు మోహన్ కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆకాశ దీపోత్సవం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 22
బీబీపేట మండల కేంద్రంలో బుధవారం రోజున కార్తీకమాస పాడ్యమి సందర్భముగా బీబీపేట లో గల శ్రీ నగరేశ్వర సమేత శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయం నందు ఘనంగా ఆకాశ దీప మహెూత్సవ కార్యక్రమం ప్రారంభించబడినది. ఇట్టి కార్యక్రమం కార్తీక మాసం, నెల మొత్తం సాయంత్రం సాయం సంధ్య వేళలో జరిపించబడును అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అర్చకులు మనోజ్ పాండే అధ్యక్షులు పబ్బ యాదగిరి మరియు ఆర్య వైశ్య సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు




## సెక్రటరీని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలి

గాంధారి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో బుధవారం రోజు మహా ధర్నా జరిగింది. దుర్గం గ్రామపంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్ల వేతనాల్లో జరుగుతున్న దోపిడీపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఐటీయూ మండల కార్యదర్శి ప్రకాష్ నాయక్ మాట్లాడుతూదుర్గం పంచాయతీలో ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్లు పనిచేస్తున్నారని, ఒక్కొక్కరికి రావలసిన నెలవారీ వేతనం ₹9,500గా ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, వాస్తవంగా తక్కువ మొత్తాలు చెల్లిస్తున్నారని తెలిపారు.సంతోష్ %– ₹%7,000,సోమ్లు %– ₹%6,000,శివలాల్ %– ₹%6,000,సాంబు %– ₹%5,000,తుకారాం %– ₹%9,500,ఇలా నెలకు సుమారు ₹14,000 మొత్తాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ అక్రమంగా దోచుకుంటున్నాడని ఆరోపించారు.సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ ం “సెక్రటరీని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలి. కార్మికుల కష్టార్జిత వేతనాన్ని దోచుకున్న వారికి రక్షణ ఇవ్వబోము. డిమాండ్ నెరవేర్చకపోతే ‘చలో కలెక్టర్’ ఉద్యమం చేపడతాం,” అని హెచ్చరించారు.ఈ మహాధర్నాలో దేవిసింగ్, తుకారాం, సోమ్లు, సంతోష్, శివన్, సాంబు, రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.




## గ్రూప్ 2 లో ఎంపికైన అభ్యర్థురాలికి సన్మానం

### అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గా నియామకమైన కుర్ల మౌనిక

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 22
బీబీపేట గ్రామం నుండి గ్రూప్ 2కి ఎంపికై గత రెండు రోజుల క్రితం హైదరాబాదులో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గా నియామక ఉత్తర్వులు అందుకున్న కుర్ల మౌనికకు శు భాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించడం జరిగింది.అనంతరం వారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డా. సంతోష్ గౌడ్ మాట్లాడుతూ గతంలోని ఎస్ జి టి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూనే మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ 2 సాధించడం బీబీపేట మండలానికి మౌనిక గర్వకారణం అని ఈ ప్రాంత విద్యార్థులకు, యువతకు ఆదర్శమని అభినందించి పలువురికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు.అనంతరం మౌనిక మాట్లాడుతూ తన భర్త అనిల్ తల్లిదండ్రులు ఉత్తమ ఆదర్శ రైతు కుర్ల ఏళ్ళవ్వ సిద్దయ్య బాబాయ్ రాజు ప్రోత్సాహంతోనే గ్రూప్ 2 సాధించానని తెలిపారు. ఉద్యోగ సాధనలో ఈ ప్రాంతం యువతకు విద్యార్థులకు మెలకువలు, తప్పకుండా సహకారం అందిస్తానని మౌనిక తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ వర్సిటీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డా. టి. సంతోష్ గౌడ్ దేవునిపల్లి దేవరాజ్, పోసు శివ కుమార్, ఆముదాల నరేందర్, చిమన్ , వడ్నాల రాజు, సతీష్, వెంకటేశ్ చారి, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సొంత నిధులతో కుల సంఘాలకు నిధులు



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 22
బీబీపేట మండల కేంద్రంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి తన స్వంత నిధులతో 2వ విడత కులసంఘాలకు ఇచ్చిన మాట ప్రకారంగా బుధవారం బీబీపేట్ మండల అధ్యక్షులు అల్లం ప్రవీణ్ యాదవ్ అధ్వర్యం లో బీబీపేట రజక సంఘం ఫంక్షన్ హాల్ షెడ్డు నిర్మాణానికి ఇంజనీర్ ప్లాన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి కామారెడ్డి అసంబ్లీ కన్వీనర్ మరియు బీబీపేట్ మండల ఇంచార్జ్ కుంట లక్ష్మారెడ్డి ఓ బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్ మరియు మండల ఉపాధ్యక్షులు కందుకూరు స్వామి గౌడ్ బీబీపేట మండల అధ్యక్షులు సూరు సురేష్ మరియు రజక సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలి

## –బిజేపీ రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి డిమాండ్



నాగిరెడ్డిపేట్,అక్టోబర్22(ప్రజాజ్యోతి):
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మంజీరా నది ఉధృతితో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని జేపీ రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి డిమాండ్ చేసారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా మొత్తం అతలాకుతం అయితే జిల్లాకు స్వయంగా ముక్యమంత్రే పర్యటించిన ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు,రైతులకు నయాపైసా కూడా సాయం అందించలేదని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న జూబ్లీహిల్స్ ఎన్నికల మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదని ఎద్దేవా చేశారు. అన్నదాతల కన్నా ఎక్కువ ప్రాముఖ్యత జూబ్లీహిల్స్ ఎన్నికల పై చూపిస్తున్నారని విమర్శించారు.ఈ భారీ వర్షాల వల్ల నాగిరెడ్డిపేట మండలంలో సుమారు 3900 ఎకరాల్లో పంటలు పూర్తిగా నీటమునిగి రైతులు నష్టపోయారని,ఎకరాకు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి నష్టపోతే ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేసారు.ముఖ్యమంత్రి రైతులను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు ప్రక్రియ అంతా ఒక నాటకమని ముఖ్యమంత్రి ఆడిన డ్రామాగా అభివర్ణించారు.బీసీ రిజర్వేషన్లు చట్ట రూపం దాల్చడానికి పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ఆమోదం పొంది రాష్ట్రపతి ఆమోదించినప్పుడే కార్యరూపం దాలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఊరికే బీజేపీని బద్నాం చేస్తున్నారని హామీ ఇచ్చేటపుడు బీజేపీ పార్టీ గుర్తుకు రాలేదా అని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల పెట్టకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని,ఇకనైనా ప్రభుత్వం మేలుకొని రైతులను ఆదుకోవాలని సూచించారు.అనంతరం మండలంలోని బంజరా తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని దర్శించుకొని ఆలయ అభివృద్ధికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు దేవి సింగ్, హన్మండ్లు,కిషన్,గోపాల్,రాజు,విష్ణు, మల్కు రాజు,సిద్దిరాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శ



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ )అక్టోబర్ 22, ఇందల్వాయి మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను ఆయన స్వయంగా పరామర్శించి సానుభూతి తెలిపారు. తిర్మన్ పల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.అదేవిధంగా ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సతీష్ తండ్రి కాపర్త రాములు మృతిపై ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.తదుపరి, ఇందల్వాయి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాగౌడ్ మరణంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాలయ్య మృతి చెందదంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ గౌడ్, తిర్మన్ పల్లి మాజీ ఎంపీటీసీ చింతల కిషన్,నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎల్లారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ నరేష్, సీనియర్ నాయకులు మోహన్, యువ నాయకులు అతిష్, లోలం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మల్లాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇందల్వాయి ఎమ్మార్వో.

ఇందల్వాయి. (ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 22
ఇందల్వాయి మండల కేంద్రంలోని. అంసన్పల్లి. ఎల్లారెడ్డిపల్లి లోలం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మార్వో మాట్లాడుతూ. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని. ఐకెపి సిబ్బందిని ఆయన కోరారు. ప్రతి ఒక రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని. ఎమ్మార్వో అన్నారు. మహిళలు మీ మీ సంఘాలను నడుపుకొని. సెంటర్ ద్వారా వచ్చే లాభాన్ని మీ గ్రామ సంఘాలకు లాభదాయకంగా ఉంటుందని. ఎమ్మార్వో గుర్తు చేశారు. ప్రతి మహిళ ఎవరిమీద ఆధారపడకుండా ఉన్నప్పుడే మీరు అన్ని విధాల ముందుకెళ్తారని ఆయన అన్నారు మీరు. అన్ని విధాల ముందుకెళ్తారని.ఎమ్మార్వో అన్నారు , ప్రభుత్వం ఏ రేట్ నిర్వహించిందో అదే రేటు ప్రకారం. ఐకెపి సెంటర్ లో కూడా ఉంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. ఏపిఎం సునీత.. సీసీ ఉదయ్ గ్రామ సంఘం అధ్యక్షురాలు రుణేంద్ర సిఏలు బుక్ కీపర్లు మహిళా గ్రూప్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## క్రీడలతో ఉల్లాసం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ ధర్పల్లి సర్కిల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో సిరికొండ మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంటు ను ప్రారంభించిన సీఐ బిక్షపతి. అనంతరం ఆయన క్రీడాకారులను యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. దీని ఉద్దేశం సే నోటు డ్రగ్ కొన్ని సంవత్సరాల క్రితం డ్రగ్స్ అనేది దూలిపేట వైజాగ్ ఏరియాలో ఉండేది. అది రాను రాను పట్టణాల నుండి నగరాలకు, నగరాల నుండి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుండి మండలాలకు, గ్రామీణ ప్రాంతాలకు రావడం జరిగింది అని అన్నారు. క్రీడలు అలవాటు ఉన్నవారు జీవితంలో ఉద్యోగమైన సంపాదిస్తారు వ్యాపారంలో నైనా స్థిరపడతారని అన్నారు. క్రీడలు చెడు అలవాట్లు ఉన్నవారికి ఆటలు ఆడితే అలవాట్లకు మరలకుండా దోహదం చేస్తాయని అన్నారు. క్రీడలు మన శరీర దృఢత్వానికి ఉల్లాసానికి ఎదుగుదలకు శక్తిని ఇవ్వడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గాంజా మందు డ్రగ్స్ ఊర్లో ఉండే క్లోరోఫామ్ కు అలవాటు పడ్డవారు శారీరకంగా మానసికంగా సామాజికంగా చెడిపోతారు. కుటుంబానికి భారంగా మారుతారని అన్నారు. క్రీడల వల్ల మనిషి చెడు అలవాట్లు రాకుండా అడ్డుపడతాయన్నారు. ధర్పల్లి 6 టీమ్స్, సిరికొండ 18 మొత్తం 24 టీములు పాల్గొంటున్నాయి. వాలీబాల్ టోర్నమెంట్ను సీఐ బి బిక్షపతి సర్వీస్ చేసి ప్రారంభించారు. ఎస్సై జె రామకృష్ణ అటువైపు నుండి సర్వే చేశారు.

## పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన

గాంధారి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)
దేశ రక్షణ కోసం ప్రజల ప్రాణాలను కాపాడుతూ శత్రువుల దాడిలో వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ బుధవారం రోజున గాంధారి బస్టాండ్ ఆవరణలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, పీసీలు ఎస్. ప్రభాకర్, సాయిలు తదితరులు స్మృతిగీతాలు పాడి, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ప్రమాద పరిస్థితుల్లో వెంటనే డయల్ 100, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం టోల్ఫ్రీ నంబర్ 1930, మహిళల భద్రత కోసం షీ టీమ్స్ నంబర్ 8712686094ను సంప్రదించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, పీసీ రఘు పాల్గొన్నారు. ప్రయాణికులకు అర్థమయ్యే రీతిలో సైబర్ నేరాలు, భద్రతా చర్యలపై వివరించి ప్రజల్లో చైతన్యం కల్పించారు.



## ఇందిరమ్మ ఇంటిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

నాగిరెడ్డిపేట్,అక్టోబర్22(ప్రజాజ్యోతి):
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లలిత కుమారి,తహసీల్దార్ శ్రీనివాస్ రావుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు.మండలంలో 379 ఇందిరమ్మ ఇళు ్లు మంజూరు కాగా సగానికి పైగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని,వ్యక్తిగత కారణాల వల్ల కొందరు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభించలేదని అన్నారు. అయితే ప్రభుత్వం ప్రతి పేదవారికి ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని కానీ ఇండ్ల నిర్మాణాలు నత్త నడకన కొనసాగడం సరైంది కాదన్నారు. అందుకు ప్రతి లబ్ధిదారుడు ఇండ్ల నిర్మాణం చేసే విదంగా అధికారులు,నాయకులు చొరవ చూపి లబ్ధిదారులతో చర్చించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని,ఒకవేళ అనుకోని పరిస్థితుల్లో లబ్దిదారుడు తనకు మంజూరైన ఇంటిని నిర్మాణం చేయకపోతే అదే గ్రామంలో ఆసక్తి ఉన్న మరో లబ్దిదారుడుని ఎంపిక చేసి మంజూరైన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు.లేదా ఇతర గ్రామంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, నాయకులు రాంచంద్రారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

### ఆర్డీఓ పార్థసింహారెడ్డి

ఎల్లారెడ్డి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని లక్ష్యం చేరుకోవాలన్నారు.కష్టపడి ఎంతో శ్రద్ధ, ఏకాగ్రతతో చదివితేనే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నేను కూడా ప్రభుత్వ కళాశాలలోని చదువుకున్నానని గుర్తు చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మంచి ప్రభుత్వ కొలువులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కొనియాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రకాంత్, అధ్యాపకులు శివకుమార్ నాగనిక, గంగారెడ్డి, సిద్దురాజ్, కృష్ణ ప్రసాద్, శశిధర్, చంద్రకాంత్, సంతోష్, సురేష్ రెడ్డి, సప్న, గోదావరి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 22
ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి ఇటీవలే పురుగుల మందు తాగి మరణించిన విషయం తెలిసిందే.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బుధవారం మాజీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. జంగిరి లక్ష్మి మరణించడంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. గ్రామానికి కాంగ్రెస్ నాయకురాలుగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు.మనసులో ఎలాంటి కల్మషం లేకుండా కలిసిమెలిసి ఉండేదని గుర్తు చేశారు,వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, ఎన్డిసిసిబి డైరెక్టర్ కోరట్పల్లి ఆనంద్ సంతోష్ రెడ్డి, దశరథ్, వసంత్ రావు,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా విద్యుత్ వాడితే శాఖపరమైన చర్యలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ డిఈ డిపి ఆదేశంతో నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో కురుమ గంగారం ఏజియల్ మోటర్ ఇల్లీగల్ గా నడుస్తుందని తెలియడంతో. బుధవారం న్యావనంది గ్రామానికి పెళ్లి ఎక్కడైతే ఇల్లీగల్ గా ఏజియల్ 5 హెచ్ పి మోటర్ ఎస్ ఎస్ 38, 100 %ఎఇ% ట్రాన్స్ఫార్మర్ పై బెజ్జారం రమేష్, తండ్రి నారాయణ ఇల్లీగల్ గా నడుస్తున్న కరెంటు స్టార్టర్ డబ్బాను తీసుకువచ్చి సిరికొండ సబ్ స్టేషన్ లో ఏఈ చంద్రశేఖర్ ఇవ్వడం జరిగిందని, ఏడిఈ డిపిఈ లక్ష్మీ నాయక్ ఏ ఈ ఈ డిపిఈ కిషన్ తెలిపారు. ఇల్లీగల్ గా నడుస్తున్న మోటర్ యజమాని బెజ్జారం రమేష్ పిలిచి వారిని విచారించి, ఇకముందు విద్యుత్ అధికారుల అనుమతి లేకుండా మోటర్ ను నడిపించరాదని వారిని హెచ్చరించి, ఇప్పటివరకు నడచినటువంటి కరెంటు బిల్లును కట్టాలని వారితో రాయించి సంతకాలు తీసుకుని పై అధికారులకు సిఫార్సు చేస్తున్నామని లక్ష్మీ నాయక్ తెలిపారు. రైతులు ఎవరైనా విద్యుత్ సర్వీస్ నెంబర్ లేకుండా అక్రమంగా నడిపిస్తే అట్టి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని లక్ష్మీ నాయక్ తెలిపారు. మీసేవ ఆన్లైన్ ద్వారా రైతులు డీడీలు చెల్లించి రిసిప్ట్ సంబంధిత ఏఈకి ఇవ్వాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి చంద్రశేఖర్, లైన్ ఇన్స్పెక్టర్ లు, లైన్మెన్లు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## సిరికొండలో చీకట్లో దళితుని అంత్యక్రియలు..!



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన ఒక ఘటన స్థానిక ప్రజలను కలచివేసింది. చీకట్లోనే దళితుని అంత్యక్రియలు జరగడం దళితుల దుస్థితిని మరోసారి బహిర్గతం చేసింది. విద్యుత్ కాంతి లేక, బోర్వెల్ నీరు లేక, సరైన రహదారి లేక, స్మశానంలోకి వెళ్లడం కూడా కష్టమైపోయింది.స్మశాన వాటికకు వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులు మొబైల్ ఫోన్ల టార్చ్ ల కాంతిలోనే మృతదేహాన్ని దహనం చేయాల్సి వచ్చింది. కొందరు కన్నీళ్లు ఆపుకోలేక ఏడ్చారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ దృశ్యాన్ని చూసి కంగుతిన్నారు.సర్కారు మాటలు పెద్దవి... పనులు సున్నా!”అని స్థానిక ప్రజలు మండిపడుతూన్నారు. స్మశాన వాటికలు అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కానీ ఇక్కడ చీకట్లో మృతదేహాన్ని మోసుకెళ్లి దహనం చేయాల్సి వస్తోంది.ఇది మానవత్వానికి అవమానం! అని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సదుపాయాలు లేక దళితుల చివరి యాత్ర చీకట్లో!స్మశాన వాటికలో విద్యుత్ కనెక్షన్ లేదు.నీటి సదుపాయం లేదు.రహదారి పూర్తిగా దెబ్బతిన్నది.మృతదేహాన్ని మోసుకెళ్లడం కూడా ప్రమాదంగా మారింది. వానకాలంలో బురదలో జారిపడే పరిస్థితి ఉంది. ఇది 2025లో జరుగుతోందంటే సిగ్గుచేటు!అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దళిత స్మశాన వాటిక అభివృద్ధి వెంటనే చేయాలి.గ్రామ ప్రజలు, యువత, మహిళలు కలసి తక్షణమే విద్యుత్ కనెక్షన్,బోర్వెల్ ఏర్పాటు, రహదారి నిర్మాణం, షెడ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.దళితుల గౌరవం మాటల్లో కాక చేతల్లో చూపించాలి అని అన్నారు.స్మశాన వాటికకు శాశ్వత సదుపాయాలు కల్పించకపోతే, సమూహంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం అని హెచ్చరించారు.

## ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు.

రెంజల్, అక్టోబర్ 22 ( ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం మోహన్ మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని ఆయన కోరారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2389, బి గ్రేడ్ రకం, ధాన్యానికి 2369 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నితిన్, రాజు, గంగారాం, యాత్ అధ్యక్షులు కార్తీక్, కిరణ్, ఇందిరా,మహిళా సంఘాల అధ్యక్షులు, ఐకేపీ సిబ్బంది శివ, రాజు, లావణ్య, కవిత పాల్గొన్నారు.

## డిఆర్డిఏ పీడీ ఆకస్మిక తనిఖీ



రెంజల్, అక్టోబర్ 22 ( ప్రజాజ్యోతి ):
రెంజల్ మండల కేంద్రంలో బుధవారం రోజున డిఆర్డిఏ పీడీ సాయ గౌడ్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి. కొనుగోలు కేంద్రాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాయ గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల సమీపములో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా హమాలిలు, గోనెసంచుల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఇందిరా క్రాంతి పథం సిబ్బందిని ఆదేశించారు. రైతుల ఎండబెట్టిన వరి ధాన్యమును సిబ్బంది ఎప్పటికప్పుడు 17% తేమశాతం పరిశీలించి కొనుగోలు చేపట్టాలని సూచించారు. రోజువారి క్రయవిక్రయాలు, లోడింగ్, రైస్ మిల్ వివరాలు పుస్తకాల ఎప్పటికప్పుడు నమోదు చేపట్టి అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్, తస్లీమ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, రైతులు, ప్రజలు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ఆర్మూర్ అక్టోబర్ 22(ప్రజాజ్యోతి)
ఆర్మూర్ , మండల పరిధి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోవింద్ పెట్ గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ బంటు మహిపాల్ , నాయకులు రైతులతో కలిసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్లు నల్లూరి రమేష్,ఎర్రం వంశీ, కాశిరెడ్డి శ్రావణ్, సెక్రెటరీ బొడ్డు రమేష్,మాజీ వైస్ ఎంపీపీ ఈ గంగాధర్ , గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అంతిరెడ్డి గంగాధర్ , బండమీద అజయ్,ఏ ఈ ఓ గంగజల , సంఘ సిబ్బంది శ్రావణ్ ,ప్రశాంత్ ,రైతులు పాల్గొన్నారు.14

## ఎంఈఓగా గాయత్రి

ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 22
ఇందల్వాయి నూతన మండల విద్యాశాఖ అధికారిగా ఎస్ గాయత్రి బాధ్యతలు స్వీకరించారు. వీరు ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నత అధికారులు ఇందల్వాయి మండలం ఎం ఈ ఓ గా నియమించడం జరిగింది. గతంలో పనిచేసిన ఎంఈఓ శ్రీధర్ సార్ అనారోగ్య పరిస్థితులు దృష్ట్యా సెలవు పెట్టినందున ఆస్థానంలో శ్రీమతి ఎస్ గాయత్రి మేడం గారిని ఇందల్వాయి మండల నూతన ఎంఈఓ గా నియమించారు . ఈరోజు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వీరికి పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కే భార్గవ్ శ్రీనివాస్ గార్లు ఘనంగా సన్మానించారు .

## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన పోలీస్ కమిషనర్



నిజాంబాద్ రూరల్: అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఉత్తర్వుల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులను కలిసి అమరుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులతో ప్రభుత్వం నుంచి అందిన సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంకా ఏమైనా ప్రభుత్వం నుండి సహాయ సహకారం కావాల్సిన ఇంకా, ఎలాంటి ఇబ్బందులు ఉన్నను తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అమరులైన పోలీస్ కుటుంబాలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారి బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఎలాంటి సమస్యలు ఉన్నను నా దృష్టికి తీసుకురావాలని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య కోరడం జరిగింది.

## జన్మదిన శుభాకాంక్షలు

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 22
ఇందల్వాయి మండల కేంద్రం కు చెందిన పత్రిక విలేకర్ శ్రీపతి జలంధర్ పుట్టినరోజు సందర్భంగా ఇందల్వాయి మండలం పత్రిక సోదరులు పుట్టినరోజులు పురస్కరించుకొని శ్రీపతి జితేందర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్రిక సోదరులు పూజం రవికుమార్,పాశం చిన్న నర్సింలు ,జెగ్గ రాములు,మెండే అశోక్,దేగం పోచయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## 7వ బెటాలియన్లో పోలీస్ అమరుల వారోత్సవాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ డిచ్పల్లిలో బుధవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ శ్రీ సి.హెచ్. సాంబశివరావు ఆధ్వర్యంలో ఉదయం డిచ్పల్లి గ్రామంలో పోలీస్ బ్యాండ్ ప్రదర్శనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది తమ సహచర అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళు లు అర్పించారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు స్ఫూర్తిదాయకమని అధికారులు పేర్కొన్నారు.అదనపు కమాండెంట్ సాంబశివరావు మాట్లాడుతూ..పోలీస్ విభాగంలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది త్యాగం, నిబద్ధత, కర్తవ్యబద్ధత అమరవీరులకు నివాళిగా నిలుస్తుంది. అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్లో మరింత కర్తవ్యపరులుగా పని చేయాలని పోలీసు సిబ్బందిని పిలుపునిచ్చారు.తరువాత బెటాలియన్ ఆవరణలో పోలీస్ బ్యాండ్ ప్రత్యేక ప్రదర్శనను ప్రజలు ఆస్వాదించారు.కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ కె.ప్టి శరత్కుమార్, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, డిచ్పల్లి ప్రజలు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ విభాగం పట్ల ప్రజలు కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా బెటాలియన్ ప్రాంగణంలో పూలమాలలు సమర్పించి, సైలెంట్ మార్చ్ నిర్వహించారు.

## సిరికొండ ఆదర్శ పాఠశాలకు ఫైవ్ స్టార్ రేటింగ్

### ప్రిన్సిపల్ రాజేష్ రెడ్డి వెల్లడి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 22 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని ఆదర్శ పాఠశాల %ఽ% కళాశాల మరోసారి ప్రతిభ చాటింది.భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాఠశాలల పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ చర్యల ఆధారంగా నిర్వహించిన “స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్” కార్యక్రమంలో ఈ పాఠశాల మొత్తం 120 మార్కులలో 113 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచి ఫైవ్ స్టార్ రేటింగ్ పొందింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...ఈ విజయం మన బృందం కృషి, విద్యార్థుల చైతన్యం, పర్యావరణ పట్ల మన కట్టుబాటుకు ప్రతిఫలంగా వచ్చింది. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తాం అన్నారు.పాఠశాల పరిశుభ్రత, పచ్చదనం పరిరక్షణ, వ్యర్థాల సమర్థ నిర్వహణ, సురక్షిత త్రాగునీటి వసతి, బాలురు, బాలికలకు వేర్వేరు మరుగుదొడ్లు, చేతులు కడుక్కోవడానికి స్టేషన్లు, ఇంకుడు గుంతల ఏర్పాటు వంటి అంశాల్లో అద్భుత ఫలితాలను సాధించిందని జిల్లా స్థాయి మూల్యాంకన బృందం పేర్కొంది.ఈ విజయానికి తోడ్పడిన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందికి, విద్యార్థులకు ప్రిన్సిపాల్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పాఠశాల ప్రాంగణం పర్యావరణ హితంగా ఉండడం, విద్యార్థులకు పరిశుభ్రమైన నేర్చుకునే వాతావరణం కల్పించడం కారణంగా జిల్లా స్థాయిలో విశేష ప్రశంసలు లభించాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.